క్రాస్‌వర్డ్స్-కల్యాణం

జి. వి. నరసింహం

వూళ్లోకల్లా కాస్త ఓపిక, శ్రద్ధా వున్న స్కూలు మాస్టర్లలో పరంధామయ్యనే అందు చెప్పాలి, ఉదయాన్నే లేచి, ముఖ క్షాళనం తదనంతరం స్నానధ్యానాదులు, పించి, అటు తరువాత కాస్త ఫలహారం, పీపుచ్చుకొని తన క్రాస్‌వర్డ్స్ పజిల్స్‌తో పీగా ఎనిమిది గంటలకల్లా స్కూలు కుంటాడు. మనిషిలో గడుసుదనం న్నదే కనపడదు. ఉత్త బోళామనిషి.

క్రాస్‌వర్డ్స్ అంటే పరంధామయ్యకి నిపిచ్చి. ఎప్పుడు చూసినా ఆకాయి ల్లో తలదూర్చి లోకాన్నే మరిచి తాడు. ఇంట్లో వున్నపుడు, ఖాళీ పీరి డ్స్‌లోను, ఈ కాయితాలో అతనికి గా ఊనుపోయేది. ఖాళీ పీరియడ్‌లో, కాయితాలో కూచుంటే అతనికి గంట డా విసుపజేదికాదు సాధారణంగా లు వచ్చి క్లాసుకి పిల్చు కెళ్లేవారతన్ని. ఈ క్రాస్‌వర్డ్స్ మూలంగానే పెద్ద తురి పెళ్ళి చెయ్యగలిగాడు. కాని అదేం మాచారమో చిన్న కూతురు పెళ్ళి ఈ క్రాస్‌వర్డ్స్ మూలంగానే ఆగిపోయింది. రణం? పెద్ద కూతురి పెళ్ళి తలపెట్టే జుల్లో పరంధామయ్యకి క్రాస్‌వర్డ్స్‌లో గా లాభం వచ్చింది. అందుకే తమ పెద్ద తురి పెళ్ళి ఘనంగా జరిపించాడు. అటు త్వాత మిగిలిందంతా క్రాస్ వర్డ్స్‌కే యం చేసేడు. ఇంతలో చిన్నకూతురు ంత పెద్దదనిపెళ్ళికి తయారైంది. ర డబ్బు లేదు. ఇతరుల సొమ్మదూ చిందని పరంధామయ్యకి దారి, తెన్నూ పళ్ళేదు. అంతవరకూ పుస్తెడాకతో కురుచూస్తున్న మేనరికం కాస్తా ఎదురు రిగింది. దాంతో, శాంత పరంధామయ్యకి ండెలమీద కుంపటిలాగా తయారయింది.

శాంత, అంత రూపసి కాకపోయినప్ప కీ, అవాకారిమట్టుకు కాదు. ఆ ముఖంలో దో కనపడని ఆకర్షణమట్టుకు ఉంది. ఆమె మాయకపు చూపులు ఎవరినైనా ఇట్టే దరగొట్టేవి. ఆమె నిండైన విగ్రహం ఇతరు ని ఆకర్షించేది.

"శాంత పెద్దమనిషై రెండేళ్ళవుతోంది. సంబంధాలేనా చూడకూడదాండీ" అని రోజున అడిగింది పార్వతమ్మ.

"పైసంబంధాలకేనా ఎక్కడికని తిరిగేది. కొక్కళ్లకే దాహాలు పెరిగిపోతున్నాయి. వాళ్ళదాహాలు, కోరికలు తీర్చేసరికి మనకి బొచ్చెలు చెతికొస్తాయి" అక్కసు వెళ్ళబుచ్చేడు పరంధామయ్య.

"అవునండి. ఏదట్లా వున్నా మీకేం కావాలి? మీరు మాత్రం మీలాగ్రటీ మానరు. దానిమూలంగానే ఇంతవరకూ వచ్చింది" అన్న పార్వతమ్మ మాటల్ని సగంలోనే అందుకొని,

"అవును దాని మూలంగానే పెద్దదానికి పెళ్ళి చెయ్యగలిగేము. లేకపోతే అదిగూడా అలా లక్షణాఅంటూ ఇక్కడే వుండిపోతేనా మీద విరుచుకుపడ్డం చేతవ్వు. చేసేదుగా మీ అన్న నిర్వాకం. చేతిలో డబ్బున్నంతసేపు రోజుకి ఫదిపాల్లొచ్చేవాడు. ఇప్పుడేమయిందా ఆప్యాయతి? తన కొడు కెవతెనో ప్రేమించెట. దాన్ని తప్ప ఇంకెవత్తెని పెళ్లి చేసుకోనని ఈయన్తో చెప్పేట్ట అందుకే తనీ సంబంధం వదులుకోవలసి వచ్చిందట—ఇన్ని చెప్పే బదులు తనకే ఇష్టంలేదని చెప్పకూడదూ—వెధవ డొంకతిరుగుడు సమాధానాలూ వీడూనూ" పళ్ళు కొరికేడు పరంధామయ్య.

దాంతో కిక్కురుమనకుండా పార్వతమ్మ ఇంట్లో కెళిపోయింది. పిళ్ళి సంభాషణంతా విన్న శాంత దుఃఖం ఆపుకోలేకపోయింది. తల్లిని చూడగానే బావురుమంటూ వెళ్లి గట్టిగా పట్టుకొని

"నాకసలు పెళ్ళేవొద్దమ్మా. నామూలాన మీ రెందుకు విచారపడతారు. పెళ్ళి లేకపోతే లేకపోయింది. ఇక్కడే వుండిపోతాను" అని తల్లి భుజాలమీద వాలిపోయింది.

"అవ్వేం మాటలే పిచ్చితల్లీ! మీ నాన్న మంచి సంబంధాలు చూస్తానన్నారుగా—అట్టా ఏడవకూడదు. లేమ్మా" అంటూ ఓదార్చసాగింది పార్వతమ్మ.

పిళ్ళ సంభాషణ విన్న పరంధామయ్య మనస్సు కకుక్కమంది. తన అసహాయస్థితికి తనే నిందించుకుని పైమీద కండువా వేసుకొని వీధులో కెళ్ళేడు.

* * *

"ఏవండోయ్! ఏదో ఉత్తరం వచ్చిందండీ" అంటూ అప్పుడే ఇంట్లో అడుగెడుతున్న పరంధామయ్యకి ఓ ఉత్తరం అందించింది పార్వతమ్మ. ఎక్కణ్ణించో అని ఆత్రుతగా విప్పి చదువుతూ మధ్యలో ఓ సారి సంతోషం వెళ్ళిబుచ్చేడు. అంతవరకు ఆత్రుతతో చూస్తున్న పార్వతమ్మ "ఏమిటండీ?—ఎక్కణ్ణించి వొచ్చిందండీ!?" అని గబగబా అడిగింది.

"ఉందూ—సాంతం చదవనీ చెప్తాను" అని చదివి కాయితమ్మడిచి జేబులో పెట్టి పార్వతమ్మవేపు చూసి "అల్లుడి దగ్గిర్నుంచొచ్చింది. అక్కడేదో ఓ మంచి సంబంధం వుందని రాసేరు మన శాంతికి ఈడూ జోడైనవాడేట. బి. ఎ. పాసయాట్ట. ఎక్కడో వుద్యోగంకూడా చేస్తున్నాట్ట. అమ్మాయిని చూసింతర్వాత కట్నం సంగతి చెప్తాంట. నన్నోసారివచ్చి వాళ్లని కల్సుకోమన్నాడు. శాంతని కూడా తీసుకురమ్మని రాసేడు" అని వుత్తరం తాలూకు సారాంశం చెప్పేశాడు. అప్పటికే పార్వతమ్మ పెద్ద కొండని దింపినంత సంబరపడింది.

మర్నాడే పరంధామయ్య శాంతితోబాటు గుంటూరు బయల్దేరేడు. బండి గుంటూరు చాలా ఆలస్యంగా చేరింది. అప్పటికే బాగా పొద్దెక్కింది. వెంటనే పరంధామయ్య సామాను జట్కాలో ఎక్కించి బ్రాడీపేట నాల్లోలైను పొమ్మన్నాడు. జట్కాయమా స్పీడులో పోతోంది. మరో పావు గంటకల్లా ఇంటికి చేరుకున్నారు.

అప్పుడో ఇంట్లో అడుగెడుతున్న శ్రీహరి రావు శకుంతలకి బరులు మరదల్ని, మామగారిని చూసి ఆశ్చర్యపోయేడు.

"నమస్కారం మామగారూ. నావుత్తరం అందిందా మీకు" అంటూ ప్రశ్నించేడు.

"మరే అందుకేగా మేంవస్తే! ఇంతకీ

ఆమె: నేను పెళ్లాడాలంటే ఒకటే షరతు. నాలుగు అంకెలు జీతం సంపాదించేవాడు గాని నాకు పనికిరాడు.

అతను: అయితే మరింకేం—నాజీతం నాలుగంకెలే.

ఆమె: ఎంత మీ జీతం.

అతను: 0000.

ఆ అబ్బాయి కెందులో పనన్నావు?"

"సేమనల్ టుబాకో కంపెనీ లేదూ — అందులోనే పనిచేస్తున్నాడు — అయితే వాళ్ళని రేపు రమ్మంటాను," అంటూ శకుంతలచేతిలో తువ్వాలు పైమీద వేసుకొని పెట్టెలో కెళ్లిపోయేడు.

మర్నాడుదయాన్నే శకుంతల పెందరాళే లేచి. చెల్లెల్ని పెళ్ళిచూపులకొచ్చే వాళ్ళకనీ ఇల్లంతా చక్కపెట్టింది. మరోపావుగంటకి వాళ్ళొస్తారనగా శాంతని అచ్చు పెళ్ళికూతురులా ముస్తాబు చేసింది. ఇంతలో వాళ్ళొచ్చేశారు. జరగవలసిన మర్యాదలన్నీ జరిగేయి. పెళ్ళికొడుకు తండ్రి హనుమంతరావు శ్రీ హరిరావుని పక్కకిపిల్చి ఏం లేదన్నా అయిదు వేలన్నా కట్నంకావాలని నిక్కచ్చిగా చెప్పాడు. అదే శ్రీ హరిరావుగూడా మామగారితో చెప్పేడు.

"ఐదువేలే!" అంటూ ఆశ్చర్యపోయేడు పరంధామయ్య. అంతకి మరి తిగ్గలేనని ఖండితంగా చెప్పాడు హనుమంతరావు. పరంధామయ్య మరి మాట్లాడ్డానికి పోయేడు. అంతే ఆ సంబంధానికి తిలోదకాలొదిలేశాడు పరంధామయ్య.

మర్నాడుదయాన్నే ప్రయాణంకట్టేడు పరంధామయ్య. రైలు గుంటూరు వచ్చింది. తండ్రీ, కూతురుదిగులుముఖాల్తో శూన్యంలోకి చూస్తున్నారు. బండి అప్పుడే మంగళగిరి స్టేషన్లో అడుగు పెట్టింది. రైలులోకి ఒక్కసారి యాత్రప్రజంతా ఎక్కేరు. అంత రద్దీలోకూడ అందర్నీ తోసుకుంటూ పెట్టెలో చేరిన ఓ యువకుడు పరంధామయ్యనిచూసి "నమస్కారం మాస్టారూ!" అన్నాడు. దాంతో పరంధామయ్యకి మెలకువ వచ్చినట్లయింది.

"ఎవరు నాయనా నువ్వు?" అనడిగేడు.

"తాసిలారు శంకరంగారబ్బాయినండి" అన్నాడు యువకుడు.

"ఎవరూ? రామవా?"

"అవునండి" అంటూ పరంధామయ్యకి దగ్గరగా వచ్చేడు రామారావు.

"హరి పిలుగా! అప్పుడే ఇంతవాడివయ్యేవోయ్! గుర్తే పట్టలేక పోయేను" అన్నాడు పరంధామయ్య ఆశ్చర్యంతో రామారావు భుజంతడుతూ.

రామంది కాస్త పొడవైన విగ్రహమే. తెల్లగా పొడవుకుతగ్గ ఒడ్డుకూడా వుంటుంది. ఆ సంవత్సరమే బెజవాడలో బి. ఎ. పాసయ్యేడు. తన చిన్నతనంలో పరంధామయ్య దగ్గరే చదువుకున్నాడు. మనిషి కలుపుగోరుగా పలుసుర్లోనూ తిరుగుతాడు. కొంచెం మాటకారి. అందగాడు కూడాను. అతని విశాల వక్షస్థలం, విశాలమైన ఫాలభాగం ఇంకా అపారకమైన ఆకర్షణ అతని ముఖంలో కనపడుతూంటుంది.

"నా కనలు పెళ్లేవద్దమ్మా..." అని తల్లిబుజాలపై వాలిపోయింది.

★ క్రాస్‌వర్డ్స్-కల్యాణం ★

న్ను చూసిన ఏ స్త్రీ అయినా మళ్ళీ "సారి చూడాలని వెనుతిరక్క చూసేదు. ను రైలెక్కింది మొదలు "మా సారిపక్క కూచున్న అమ్మాయి ఎవరూ?" అని మనసు ప్రశ్నిస్తూనే వుంది. తినుకూడా "ఎవరా!" అని శాంతివేపు చూస్తూనే వున్నాడు.

ఇంతలో

"ఏమ్మా శాంతా, నీకు జ్ఞాపకం వున్నా డామ్మ మన రామం?" అంటూ శాంతవేపు తిరిగేడు పరంధామయ్య.

అదివరకే వాళ్ళ సంభాషణలో రామాన్ని గమనించిన శాంతి, ఎందుకో మరోసారి చూడాలనిపించి ముఖాన్ని రామంవేపు

ఎంతో
త్వరగా
పెద్దవాడయేడు, ఔనా?

(... కాని వాని దుస్తులు యింకా)
త్వరగా పెద్ద అయిపోతాయి. మా
దుస్తులను చాలకుండా క్రుంగేలా
చేయుటకు ఒక రోజు, ఒకసారి
ఉతుకుతే చాలును. కాని మరు కొనే మూలు
బట్టి ప్రతి గజముమీద మరియు
కుట్టి తయారుగానున్న దుస్తులమీద
'సాన్ఫోరైజ్‌డ్' లేబిలు చూస్తే బట్టి
క్రుంగునను బాధ ఉండదు. ఎన్నో సార్లు
ఉతికినా కూడ మీ దుస్తులు చాలనట్లుగా
ఎన్నటికీ క్రుంగవని మీరు
నమ్మవచ్చును.

లేబిలుమీద

·SANFORIZED·
SEED TO SEE

గీస్తే ఉన్నదా అని గమనించండి. అలా
చేస్తే మీ దుస్తులు చాలనట్లుగా
ఎన్నటికీ క్రుంగవు!

కేవలమే కేయుంటిక 'సాన్ఫోరైజ్‌డ్' క్రేడు కలిగిన అరిహాతరైన క్లూయిట్ పీబోడి అండ్ కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో సంస్థాపితము) వారిచే ప్రచురింపబడినది. ఈ కంపెనీ యొక్క కల్పితమైన ప్రమాణమునకు తగినట్లు క్రుంగకుండా ఉండే బట్టల మీదనే 'సాన్ఫోరైజ్‌డ్' క్రేడు కూడ్చు వేయుటకు అంగీకారము యిస్తాము.

వివరములకు: 'సాన్ఫోరైజ్‌డ్' వర్క్స్, 95, మెరీన్ డ్రైవ్, బొంబాయి-2.

SAN 58-1 TE

తిప్పింది. అకస్మాత్తుగా రామం కూడా శాంత వేపు చూసేడు. అంతే—ఇపీమని తల దించేసింది శాంత. అక్కడితో ఊరుకోక తన తలతో బాటు రామం మనస్సులో ఓ బాణంకూడా దించేసింది. ఒక్కసారి రామం బళ్ళంతా పులకరించింది. "అయితే మూస్టారూ! మీరింకా క్రాస్‌వర్డ్స్ కడుతున్నారా?" చిన్నవాటి చనువుతో అడిగేడు రామం పరంధామయ్య వేపు తిరిగి. కాని అతని ఆలోచనంతా శాంతిమీదే వుంది.

"రొంపిలో దిగకూడదు కాని, దిగినతరువాత పైకి రావడం మనతరమా నాయనా? దానిమూలంగానే గా ఈ స్థితికి వచ్చింది", అంటూ తన గాథనంతా వ్యక్తపరిచాడు పరంధామయ్య. ఇంతలో రైలు కృష్ణాబ్రిడ్జి దాటి బెజవాడలో అడుగెట్టింది. దిగవలసిన జనం అంతా సామానుచూసుకొంటున్నారు. మిగిలినవాళ్లు తమ జాగాల్ని కొంచెం విశాలం చేసుకొంటున్నారు. రామంకూడా తన జాగాలోంచి లేచి నిలబడి "వస్తాను మేష్టారూ" అంటూ గబగబ దిగి వెళ్ళిపోయేడు. ఇప్పుడు శాంత ఆలోచనంతా రామంమీదే వుంది. ఇంకా తనతో రామం ప్రయాణం చెయ్యాలనిపించింది శాంతికి. ఇంతలో రైలు ఒక్క కూతకూసి ముందుకి కదిలింది.

సాయంకాలానికల్లాపరంధామయ్య శాంత యింటికి చేరుకున్నారు. వీళ్ళిని వీధిలో నే చూసిన పార్వతిమ్మ గబగబా ఇంట్లో కెళ్ళి ఓ టెలిగ్రాం పట్టుకొచ్చి "చూశారా అదృష్టమంటేను!" అంటూ పరంధామయ్య చేతిలో పెట్టిందా కవరు. సారాంశం తెల్సుకున్న పరంధామయ్య పార్వతిమ్మతో

"నీకిపంగతి ఎవరు చెప్పేరు?" అని అడిగేడు.

"మధ్యాన్నం పోస్టుజవాను వచ్చిఇచ్చేడు ఎక్కడ్లోంచో అని గాభరాతో మా అన్నయ్యకి చూపెడితే ఈ పంగతి చెప్పేడు-మీకు ప్రైజు వచ్చిందని," అని "ఇంతకీ వెళ్ళిన పని పండా? కాయా?" అడిగింది పార్వతిమ్మ.

"కాయే... నేముందే చెప్పలా? ఒక్కొక్కళ్లదాహాలు తీర్చడం మనతరంగాదని" అంటూ నాన్చేశాడు పరంధామయ్య.

"పోనైండి, అదృష్టముంటే! అంతకంటె మంచి సంబంధమే వస్తుంది" అంది పార్వతిమ్మ.

"ఎందుకు రాకూడదూ అదృష్టముంటే! అయినా ఆ బ్రహ్మముళ్ళు తిప్పించడం మన వశేమా? చెప్పు బావా?" అంటూ లోపలికి ప్రవేశించేడు పార్వతిమ్మ అన్న రమణయ్య.

"అప్పుడే తయారయ్యాడా" అనుకున్నాడు పరంధామయ్య అదోలా ముఖం పెట్టి.

మేనమామ రాకతో ఇంట్లోకెళిపోయింది శాంత. పరంధామయ్య ముఖంచూసిన రమణయ్య తను వచ్చినపనిని అట్టేపుంచి, ఏదో లోకాభిరామాయణం మాట్లాడి కొంచెంసేపు కూర్చొని, తనపని రేపు చూసుకోవచ్చని అనుకొని వెళిపోయేడు.

ఆ మర్నాడు సాయంకాలమే "చెల్లాయ్! ఈ పంగతి విన్నారమ్మా!" అంటూ రయారయ్యేడు రమణయ్య.

"మొన్నీమధ్య మావాడి కిద్దామనుకున్న అమ్మాయి కలరా వచ్చి మూడుగోజుల క్రిందట పోయిందట. పాపం... ఇంతకీ విధి వ్రాత తప్పింపతరమా!" అంటూ పరంధామయ్య వేపు తిరిగి "బావా! ఆ అమ్మాయి పోవడం, ఇప్పుడు శాంతకీ సంబంధం తప్పిపోవడం. నీకేమనిపిస్తోందో చెప్పు" అనడిగేడు. దాంతో పరంధామయ్యకి ఒళ్ళు మండిపోయింది.

"నా బొందిలో ప్రాణంవుండగా నీ కొడుక్కి నాకూతుర్నివ్వను. ఏమనుకుంటున్నావో పరంధామయ్యంటే!" అన్నాడు. ఆ సమయంలో పరంధామయ్య ముఖం చూడాలేకొని వర్ణించ తరంగాదు. భీర్త వాలకంచూసి ఇంట్లో కెళ్ళిపోయింది పార్వతిమ్మ.

"నే నేమన్నానని నీకీ కోపం బావా!" అంటూ ప్రాధేయపడ్డాడు రమణయ్య.

"నాకోపం దేనికీ!...ఆనాడే నేనొచ్చి అడిగితే ఏమన్నావో జ్ఞాపకం వుందా?... నీకొడు కెవత్తెనో ప్రేమించాడని, అనికొక నీకొడుక్కి శాంత నచ్చలేదని, అంతా నీకొడుకే అక్కర్లేదన్నట్లుచెప్పావే. ఇప్పుడు శాంత నచ్చుతుందా వాడికి— చేతిలో దమ్మిడీలేకపోతేసరి ఎవరూనచ్చరు. పైసా పోగయిందవగానే కొండమీద కోతైనాసరే నచ్చుతుంది...ఇటువంటి ఇంట్లో పేనేకంటె దానికింత విషం ఇచ్చి చంపితే మంచిది" ఖచ్చితంగా తేంచేసేడు పరంధామయ్య. చెవేదిలేక ముఖంపేలేసుకొని వెళ్ళిపోయేడు రమణయ్య.

"సార్! పరంధామయ్యగారున్నారా?" అంటూ అడిగేడు పోస్టుజవాను, అప్పుడే వీధిలో అడుగెడుతున్న రమణయ్యనిచూసి.

"ఎం?" అన్నాడు కోపంతో.

"వారికోవుత్తరం వచ్చింది"అని కవరుడి రమణయ్య చేతికందించి వెళ్లిపోయేడు పోస్టుబంట్రోతు. ఇంకొద్దిగోజుల్లో మీకు డబ్బు పంపిస్తామని రాసిన క్రాస్‌వర్డ్స్ కంపెనివుత్తరం అది.

ఉత్తరం అందుకొని తిన్నగా ఇంటికెళ్ళి చించిపారేశాడు రమణయ్య. అంతకిమించి మరేం చెయ్యలేకపోయాడు.

వీధిలో బండి ఆగడం గమనించి 'ఎవరా'

(64-వ పేజీ చూడండి)

ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు
మెసర్సు సీతారామ్‌జనరల్ స్టోర్సు ఎజెన్సీస్
విజయవాడ, సికింద్రాబాదు.

తైలము

అంగవైకల్యములు బలహీనత చెంది, చిన్నదైనచో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్ రత్నంసన్స్, (Estd 1904)
మలక పేటబిల్డింగ్స్, ఆజంపూరామార్కెట్ వద్ద, హైద్రాబాద్ (దక్కన్) 2 A.P.

గ్రైపెండ్

బిడ్డల ఆరోగ్యాన్ని క్రమపరచును

అన్ని షాపులోనూ దొరకును
వ్యాపార వివరముంకు వ్రాయండి.
విల్‌ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లి.
మద్రాసు-7

56-TG

నారసింహ లేహ్యము

అంగారుతో చేరినది. మేహము నిక్కాక, నిప్పుత్రువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును. 20 తబ్బీ రు. 8-8-0. పోస్టేజి రు.1-1-

కి. వి. ఏ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం
పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా

ఆంధ్రపత్రిక రజతోత్సవ నుడికట్టు 7

అర్థం ఆధారాలు

1. పాలాలపై పాగలరాణి.
2. మూడు స్వరాలతో జరీ చేయచ్చు.
4. కలిచివర ఉన్న అవ్యక్త మధురధ్వని.
6. మొదట దేవత, అరటి చివర కలిస్తే చిమురుకొనే రాగం.
8. వేంకటరమణస్వామిలో కనబడే అందం
9. బాబోయ్ తంతే బోర్లా పడింది.
11. పూర్తిగా తుపరము కాదు. కొంత అదృష్టమే.
12. పోగూడదో అంటానికి మరోమాట.

6-వ నుడికట్టుకు జవాబులు

1 శ్రీ	శై	లం		2 ప		3 ఊ	ర్వ	4 శి
మ				ర				రీ
తి		5 శ్రీ	రా	మ	పా	6 దం		షం
				ప		డ		
7 రో	లం	8 గి		ద		9 ము	ఖ	ము
		రి		శో				
10 తు		11 జ	ల	పా	త	ము		12 క్రి
రం				న				త
13 గం	డ	ము		ము		14 వై	మ	న

13. కాలేనికాలిమ.
14. దిల్ రుబా యిలా వాయి పే పార్శ్వ పద్యం పలుకుతుంది.
16. యోగ్యతాపత్రం.
18. క్షత్రుపు ఇష్టం అనర్థం సుమా.
19. ఎట్ తిప్పినా ధరించే వస్త్రమే.
20. లేడీ లేడి

నిలువు

1. పావురం కొంచెం మార్చినా పావురమే.
3. నాపైగల భారంతల ఎంత అలగి జరిగిందో
4. చెడ్డయుద్ధం హేతువు కావచ్చు.
5. చీకటిలో కూడా వడుం కనిపిస్తుంది.
6. వసంతుని ప్రేయసి పుష్పసుందరి.
7. కబుర్లు చెప్పే రాజధాని.
8. చురలి చివర తీసుకుని శబ్దం కలిగించవచ్చు.
10. ఏకవచనంలా కనిపించే రెండు చేతులు.
12. .....పొంగులాధిం.
15. బావలు, బరదలు తెచ్చే బ్రహ్మదేవుడు.
16. ప్రకాశంగారి ఓరుదు చివర.
17. సగం చొక్కా ఉన్న భార్య.

★ క్రాస్‌వర్డ్స్ - కల్యాణం

(23-వ పేజీ తరువాయి)

అని మూడబోయిన శాంత, బండిలోంచి దిగిన యువకుణ్ణి చూసి సిగ్గుతో ఇంట్లోకి పారిపోయింది. ఎవరో వచ్చేరని తండ్రితో చెప్పింది. 'ఎవరా' అని వీధిలో కొచ్చి రామాన్ని, ఇంకోవ్యక్తిని చూసి ఆశ్చర్యపోయేడు పరంధామయ్య. పరంధామయ్యని చూసి నమస్కారం చేసేడు రామం." తమయన మా మామయ్యండీ" అని పరిచయం చేసేడు కేశవరావుని.

"నమస్కారమండీ!" అని ఒకర్నొకరు పలుకరించుకున్నారు పరంధామయ్య, కేశవరావు.

ఇద్దర్నీ లోపలికి తీసుకెళ్ళి కూర్చోపెట్టి ఇంట్లో కెళ్ళి భార్యతో చెప్పేడు బాళ్ళొచ్చినట్లు. ఆవిడ వంటింట్లో కెళ్ళిపోయింది. తను బాళ్ళదగ్గర కూర్చున్నాడు.

"ఏమిటండీ సంగతులు? వస్తున్నట్టు వుత్తరమేనా రాయకపోయారా? అసలో కుండా ఒక్కసారి వచ్చేరు" అన్నాడు పరంధామయ్య చిరునవ్వు నవ్వుతూ.

"మామయ్యా ఈవూళ్ళోవుండగా వుత్తరమెందుకని రాయలేదు" అంటూ ఇంకా ఆలస్యం ఎందుకని.

"ఇది మీకిమ్మని నాన్నగారిచ్చేరండి" అని ఓకవరు పరంధామయ్య చేతిలో పెట్టాడు రామం.

ఏమిటో అని గాభరాగా ఆ ఉత్తరం విప్పి చదువుకోటం మొదలెట్టాడు చదువుతున్నంతసేపూ అతని ముఖంలో విరిసిన ఆనంద రేఖల కంతేలేదు. పూర్తిగా చదివిన తర్వాత ఆనందం పట్టలేక ఒక్కుగుటున యింట్లో కెళ్ళి భార్యతో ఆ విషయం కాస్తా చెప్పేసి "అమ్మాయిచేత కాఫీ పంపు" అంటూ తిను వాళ్ళదగ్గర కొచ్చి కూర్చున్నాడు. ప్రక్క గదిలో గుమ్మందగ్గర నిలబడ్డ శాంతకూడా ఆ సంగతి సాంతం విని సంతోషం ఆపుకోలేక సిగ్గుతో ముఖం కప్పుకొని మంచంమీద పడిపోయింది.

"శంకరంగారంతటి పెద్దవారడుగుతే నే కాదనగలనా, చెప్పండిఅన్నయ్యగారూ, పెద్దల దయంటూ కలిగి రావాలిగాని..." అంటూ వుండగా—

"అది సరేకానీ...మీరెంత తొందర్లో ముహూర్తం పెట్టిస్తే మావాడికంత మంచిది" అంటూ రామం వేపు క్రీగంటచూసేడు కేశవరావు. రామం ముఖం సిగ్గుతో కందగడ్డలా అయిపోయింది. అప్పుడే కాఫీ కప్పుతో యివతల అడుగెడుతున్న శాంత ఆ మాటలు విని క్షణం ఆగిపోయింది.

అది గమనించిన పరంధామయ్య "రామ్మా! మరేం ఫరవాలేదు. మనవాళ్ళేగా" అన్నాడు. వెనకనించి తల్లికూడా ప్రోత్సహించింది వెళ్ళమని. రామం, కేశవులు శాంతని చూసేరు. శాంత సిగ్గు భరించలేక పోయింది. కాఫీ కప్పులు పరంధామయ్య దగ్గరగా నున్న టేబుల్ మీద పెట్టి, రామంవేపు క్రీగంట చూసి గిరుక్కున తిరిగి గదిలో కెళ్ళిపోయింది. శాంత వదలిన దృశ్యాణం తిరిగి, రామం ఓ క్షణం పాటు అలాగే వుండిపోయేడు. కేశవరావు, పరంధామయ్య మాట్లాడుతున్న మాటలే వినపళ్ళేదు రామానికి.

పెద్దలిద్దరూ మాట్లాడుకొని, చివరికి మాఘ మాసంలో పెళ్ళి స్థిరపరచేరు.

చిన్న మేనరికపెళ్ళి, పెద్ద మేనరికపెళ్ళి కన్నా ఘనంగా జరిపించి, అందర్నీ సంతోషపెట్టగలిగేడు పరంధామయ్య క్రాస్‌వర్డ్స్ ధర్మమా అని. ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street Madras-1 Editor S. Sambhu Prasad.